# తీరని తియ్యని కోరిక!!

రచన; శ్రీ పప్పు చిట్టిదాసు



పుచ్చపువ్వులా విరిసిన వెన్నెల్లో సన్నజాజిపందిరి క్రింద జానకితో సరాగాలలో తేలాలి. నారాయణ కోరిక యిది. ఇదేమంత తీరని కోరిక కాదు.

వెన్నెల కొనుక్కోనక్కరలేదు. కట్నంతో కలిసి వచ్చిన అర్ధాంగి జానకి తన కందుబాటులోనే వుంది, స్వంతయిల్లయితే ఆలోచనలకు తగినట్లు వుండకపోవచ్చు. అద్దె కొంప - ఆ యెంచుకోడంలో సన్నజాజి పందిరున్న కొంపే యెంచుకున్నాడాయె.

సరాగాల కోరిక తీరకపోవడం యేమిటి?

నారాయణకు వివాహమైన కొత్తరోజులు, మూడు వేల కట్నంతో ముచ్చటగా జానకి వచ్చింది. అత్తవారి దృష్టిలో అమూల్యమైన వుద్యోగం తనకుంది, జానకి కెలావుందో!!

దిగబెట్టవచ్చిన తనవారు, దానివారు వెళ్లారు. ఇల్లు నిశ్శబ్దంగావుంది. రెండు గంటలు ముందే వచ్చేశాడు 'జానీ' అని ముద్దుగా పిలవాలనుకుంటూనే. ఏంవోయ్ యేం చేస్తున్నావ్ - మగబిగి చెడనీకుండా పిలచాడు నారాయణ.

'ఏం లేదు... పెట్టె'... తన పెట్టె సర్దుకుంటూన్న జానకి గదిలోనుంచి సమాధానం చెప్పింది.

'ఆ దరిద్రుని ఇల్లు గుల్లజేసి యేం మోసుకొచ్చావు' అంటూనే ఆమె పెట్టె గాలించాడు, ఉగ్రుడైపోయాడు నారాయణ. పెండ్లిలో ఆమెకు దొరికిన కానుకలు, స్టీల్ సామానులు, బెర్లిన్ టెరికాటన్ చీరలు వగైరాలలో మూడువంతులకు పైగా అత్తవారు కాజేసుకున్నారు. ఇలాటి దేదో జరుగుతుందని ముందే తెలిసినట్టు ఆమెకు వచ్చిన కానుకలు జాబితా చేసుకున్నాడు నారాయణ.

ఆ దరిద్రుడు నా సామాన్లన్నీ యెందుకుంచేసుకొన్నట్లు? మామగారి నుద్దేశించి భార్యతో అధికారంగా అన్నాడు నారాయణ.

'మీ సామాన్లా?' అని తెల్లబోయింది జానకి. అకాస్త పలుకులో — 'మూడు వేలు మీ కిచ్చిన మా నాన్న దరిద్రుడా - అంత వైభవంగా వివాహం జరిపి అయినవాళ్ళందరితో గౌరవ మర్యాదలు యెండ్లతరబడి నార్జించి - అందుకు లాంఛనంగా వచ్చిన కానుకలు - తొలిమలి మా నాన్న వారి వారి కివ్వగా యింకా యివ్వనుండగా వచ్చినవే కదా - అలాంటప్పుడు అవి 'మీ సామాన్లా?' అని జానకి అరచినంతగా నారాయణ అవగాహన పని చేసింది, రౌద్రం ఆగిపోయింది.

జిడ్డు ముఖమా! నీకు పెళ్లా? ఎందరు నచ్చకుండా పోయారు? వందమందికి పైగా కన్యాదాతలు నా కాళ్ళు చుట్టూ తిరిగినా - అందమైన వాళ్ళకీ, ఆస్తులు అంతస్తులు వున్న వాళ్ళకీ వరుడు దొరకకపోడు. దీనినియెవ్వరూ నచ్చరు - అని త్యాగంచేసి నీ కన్నె చెరవిడిపించిన విశ్వాసం నీకుంది? మీ బాబుకుంది?

నా నిర్ణయానికి యెదురులేదు. మొగుడూ, కాపురం కావలిస్తే నగదు కట్నాలతోసహా నీకు వచ్చినవన్నీ తీసుకొని వచ్చినవాడే నా గడప యెక్కడం— వెళ్లు దరిద్రముఖమా.

ఆ వేశం నారాయణ సొమ్ము. శాంతం మౌనం జానకమ్మ సొత్తు. ఆ సాయంత్రంగాని, వెన్నెలగాని రాత్రిగాని క్రమగతి తప్పకుండా తరలిపోయాయి. సన్నజాజి విరిసి వాసనలు చిమ్మి రవి రాకతో తుమ్మెదల రాకకు స్వాగతం పలికి వెళ్లిపోయాయి.

* * * *

నారాయణది పుట్టెడుకూటి బలగం. తండ్రి వెంకటరావు ఎలిమెంటరీ స్కూలుమాష్టరు. తొమ్మండుగురు

*There is Joy*
*Where There is !!*

HIGH PRESSURE WATER SYSTEM



Sugijo
DEEP WELL
PUMP SETS

JOTHI
ENGINEERING WORKS
INDUSTRIAL ESTATE
MADURAI-7

ATHMAS.

ఆడపిల్లలు, వరప్రసాది ఒక్క కొడుకు. నారాయణ పూర్తిపేరు నారాయణ వరప్రసాద్. అమ్మా నాన్న ప్రసాద్ అనే పిలుస్తారు. అక్కలకు, చెల్లెళ్ళ పెళ్ళిళ్లు అయినవి. అదంతా వెంకటరావు మేష్టారి మంచితనం. వృత్తిమీద అతని ప్రగాఢ విశ్వాసం. ఆడపిల్లలతండ్రిగా ఆయనమీద ఆశలు కిట్టనివారికి కూడా ఒక జాలి. తన అప్పచెల్లెండ్రకు తన తండ్రేం యిచ్చాడు. బాగ కేముంటున్నారో!! ఈ ఆలోచనలు తన దగ్గరికి రాకూడదు. తన ప్రత్యేకత తనకుంది. రత్నాల బొమ్మలులాంటి తన అప్పచెల్లెళ్ళ విషయంలో కోతులులాంటి బావలు గోర్లు గిల్లుకోవడం తప్పిస్తే కోరికలు కోడమే!

అయినా శని పట్టినట్టు తనకా కాన్కల గోడ ఎందుకు? వచ్చినవి దక్కాయి—రానివి పోనీ అనుక్కుంటే పోలే—తనకేం దరిద్రం!! నారాయణప్రసాద్ ధైర్యమైన యోచనలతోపాటు ఇలా ఆలోచనలుకూడా చేసుకొనే వుంటాడు. వెంటనే జానకమ్మ కన్నవారింటికి తిరుగు ముఖం పట్టలేదు.

* * * *

మూడురోజులు వెతికి సెలెక్టు చేసుకున్న యిల్లు, కన్నె బుస్సుమని రొదిరించని జానకి - మళ్ళా వెన్నెల రాత్రిలొచ్చాయి. జాజిపందిరి విరబూస్తోంది. పూరు ఉద్యోగం మారి మళ్లా కాపురం. చిరంజీవి పద్మజ పుట్టి యేడాదయింది గాంధీ పుట్టి ఆరేళ్ళయింది. సరోజిని బ్రతికుంటే నాలుగేళ్లు నిండేవి. గిరిజకి మూడోయేడొచ్చింది. నాన్న పోయి ఆరేళ్లు నిండిపోయాయి. అమ్మ ఒంటరి. కాపు పంపడం లేవడం జానకి బ్రతుకు టపా బంట్రోతులా వుంది.

నిజంగా యీ యేడాది తను తిరుగులేని నిర్ణయాలు తీసుకొన్నాడు నారాయణప్రసాద్.

పట్నంలో కాపురం. అమ్మని గాంధీని, గిరిజని అక్కడుంచేసే - జానకి పద్మజ తనూ యిక్కడుంటారు. ఈ వూర్లో యెలాగు చదువు సదుపాయలేదాయె మరి. వంగ రాజా తలుచుకుంటే కాకేం చేస్తాయి. కాపురం పెట్టాడు. జానకి పూర్వంకంటే మరీ బాగుంది. చూపులో మాతృత్వపు వెల్లువ చూసిన నిండు. ఏమండి! ఆ పిలుపు. అందులో అమృతంలో రంగరించి పోతపోసిన ఆజ్ఞ వుంది.

'ఇక్కడ మల్లెపూలు చవకా? యిన్ని మోసుకొచ్చారు ఏమండి!' అంది జానకి.

కావలసినవి ఖరీదైతేమాత్రం కావలసినన్ని కొనుక్కోవడం మానేస్తామా? రెండు ధూపాయల బొండుమల్లెలివి.

# జీవితంలో వెలుగు నింపిన దీపావళి



* రచన: శ్రీమతి పోతుకూచి కనకదుర్గ *

తూర్పు తెల్లవారింది. పక్షుల కిలకిల రావాలు మొదలు పెట్టేయి. బాల భాస్కరుడు, లేత కిరణాలు జగన్నాథం ముఖాన్ని తాకాయి. ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. "అబ్బ! చాలా పొద్దెక్కింది. ఎన్నడూ లేంది ఇంత నిద్ర పట్టింది" అనుకున్నాడు. కిటికీలోంచి బయటకు చూశాడు. వాకిట్లో రిక్షా ఆగింది. "ఎవరొచ్చారో ఇంత ఉదయాన్నే" అనుకుంటూ ప్రక్కమీద నుంచి లేచి పెరట్లోకి దారితీశాడు కాలకృత్యాలు తీర్చుకొనే నిమిత్తం.

పెరటి సానుకొని ఉన్న వంట గదిలోనుండి మాటలు వినబడుతున్నాయి. తన భార్య కాంతతో ఎవరు మాట్లాడేది. ఆ కంఠం తనకు సుపరిచితమైనదే. తన కూతురు రమది. రమ అత్తవారింటినుంచి ఎందుకు వచ్చినట్లు. కాపురానికి వెళ్ళి రెండు నెలలు పూర్తికాలేదు. అతని మస్తిష్కం మొద్దుబారిపోయింది. ముఖం కడుక్కొని లోపల ప్రవేశించాడు జగన్నాథం. తన భార్య కాంతమ్మ మాటలు వినబడ్డాయి గదివద్ద ఆగిపోయాడు.

---

కావలసినన్ని కొనుక్కోడానికి యివి కానిరోజులండీ ఆ రెండు రూపాయిలుంటే పద్మలో జుబ్బా వచ్చునే, గాంధీలో పుస్తకం వచ్చునే. ఉదయానికి కాఫీపొట్లాం తెచ్చారా, మల్లెపూవుల కాఫీయేనా?

మొగవాడిపాలిట భార్య ఒక కమ్చి - కానరాని దెబ్బలు కదలించే గుండెలు.

సన్నజాజి పందిరి వెన్నెల జానకి, వీటన్నింటిమాట కేంగాని శ్రీమతి జేబులోవుంచిన సామాన్ల చీటీ జ్ఞాపకంగా తీసిచూస్తే—చాలావున్నాయి. రేపంటే ఆదివారం శలవు. ఓయ్...యివన్ని తెచ్చుకు వచ్చేస్తానోయ్ అని నారాయణ బయలుదేరాడు.

అందాకా "ఏమండీ!" అని జానకమ్మ అందించినకందు కాని మరీ నడచాడు.

"పోనీలే అమ్మా ఇప్పటికయినా ఆ ఊబిలోనుండి బయటపడ్డావ్. ఒక్కగా నొక్క ఆడపిల్లవు, మాకేం బరువుగాదు. అతగాడేవచ్చి నిన్ను తీసుకెళ్లేదాకా ఇక్కడే ఉండు" అంటోంది.

అసలు జరిగిందేమిటో జగన్నాథానికి అర్థంకాలేదు. లోపలకు అడుగుపెట్టాడు. తండ్రిని చూడగానే రమ తలవంచుకుంది.

"ఏమ్మా కులాసానా? నువ్వు ఒక్కదానివే వచ్చావా? అల్లుడు రాలేదేమిటి? కార్డుముక్క రాస్తే స్టేషనుకు వచ్చేవాడిని కదా! తగినంత సౌమ్యం తెచ్చిపెట్టుకుని ప్రశ్నించాడు కూతురుని, అసలు సంగతి రాబట్టాలనే ఉద్దేశ్యంతో.

"మీరుండండి. అది అసలే బెంబేలెత్తిపోతుంటే అన్ని ప్రశ్నలు ఒక్కసారి వేస్తే ఎలా సమాధానం చెప్తుంది. ఆ అత్తగారు, మొగుడు కలిసి ఏం అరడి పెట్టారో భరించలేక వచ్చేసింది. ఒక్క ఆడపిల్ల అని ఎంతో ముద్దుగా పెంచాను అలాంటిది.........వాళ్ళ బానిసై బ్రతకటం దానికేం పట్టింది," కళ్లు వత్తుకుంది.

భార్య ధోరణి జగన్నాథానికి చిర్రెత్తుకొచ్చింది.

"ఛీ ..ఛీ...నువ్వు ఒక తల్లివేనా? కన్నకూతురు తెలియక ఏదో తప్పు చేస్తే, సరిదిద్దవలసిందిపోయి దాన్ని సమర్థిస్తున్నావా! రేపు నలుగురు ఏమనుకుంటారు. ఏమైనా ఆలోచించావా?" అసహనంగా అన్నాడు.

"చాలించండి మీ మాటలు ఇది మహానగరం. పల్లెటూరు కాదు. రోజులు మారాయి, భర్త భార్య చెప్పినట్లు నడుచుకోవాలి. అమ్మాయి బి. ఎ. ప్యాసయింది. ఉద్యోగం చేసుకుంటుంది. అంతేకాని అతగాడు ఆడించినట్లు ఆడటానికి అది కీలుబొమ్మకాదు." నిశ్చలంగా అంది కాంతమ్మ.

"చాల్లే సిగ్గులేకపోతే సరి! ఇది మహిళామండలికాదు నీ ఉపోద్ఘాతం చాలించు. కన్నకూతురి భవిష్యత్తు ఆలోచించు. లేకపోతే తల్లీ కూతుళ్లు అనుభవిస్తారు." అని